


స్వామి

కథ

# పల్లెమాదిగ అను గ్రామవివక్ష కథ

**చట్టాల గురించీ మానవ న్యాయం గురించీ సూక్ష్మ లోకంలో సమీక్షా సమావేశం జరుగుతోంది. భూగోళం మీది వివిధ దేశాలనుంచీ చట్టదేవతలు ఫైళ్ళు పట్టుకుని హాజరవుతున్నారు. చరిత్ర క్రమంలో మోసపోయిన పీడితులకు తిరుగుబాట్లు లేవదీసే శ్రమనివ్వకుండా వారికి రక్షణ కల్పిస్తామని చెప్పుకొస్తున్నారు ఆ చట్ట దేవతలు. ఆ చట్టాల్ని సమీక్షించడానికే ఇప్పుడు న్యాయదేవత తన లోకంలో కొలువు తీరింది.**

కురులు విరబోసుకున్న శిరస్సుమీద కిరీటం ధరించింది న్యాయదేవత. ఉన్నతాసనంపైన కూర్చుని ధగధగా మెరిసిపోతోంది. న్యాయం కోసమూ, ధర్మంకోసమూ ప్రాణాలిచ్చే యోధుల రక్తంతో ఆమె నుదుటి తిలకం ఎరుపెక్కుతుంది. ఆమె చెవుల్లో దూది! లోతుగా చూసే చూపుల్లో దొంగను పట్టే సూదితనం!! కళ్ళను తప్ప వినికిడి జ్ఞానాన్ని నమ్మదు న్యాయదేవత. చట్టదేవతలు ఏం చెప్పినా ఆమె ఆమె తన కంటితో చూసి తెలుసుకోవలసిందే! ఆమె పక్కనగల కాంతి కుడ్యానికి ఒక ఆకాశపు పీలిక తగిలించి ఉంది. దానిమీద విశ్వవ్యాప్త దృశ్య తరంగాల్ని కెలికి, ఏ వ్యక్తి జీవితాన్నైనా ప్రత్యక్షీకరించుకోవచ్చు. ఆమె సంకల్పమే తెరమీద బొమ్మను నడిపే రిమోట్!

న్యాయదేవత కూర్చున్న వేదిక కిందుగా దేశదేశాల చట్టదేవతలు బారులు తీరి కూర్చున్నారు. ఒక్కొక్కరూ వేదికనెక్కి న్యాయదేవత ముందు మోకరిల్లి ఏదో సంజాయిషీ ఇచ్చుకోబోయి చివాట్లు తిని వెనక్కి వస్తున్నారు.

తనకోసం ఎనౌన్సుమెంటు వినపడగానే, భారతదేశపు చట్టదేవత లేచి నిలబడి, గంతలు కట్టిన కళ్ళతో తడుముకుంటూ వేదిక ఎక్కింది. ఆమె ముఖం ఆత్మవిశ్వాసంతో నిండి ఉండటం గమనించి చిన్నగా నవ్వుకుంది న్యాయదేవత- 'ఇప్పుడు మీకు కళ్లూ, నాకు చెవులూ అవసరం. మీ కళ్ళగంతలు విప్పండి' అని తాను కూడా చెవుల్లోని దూదిని తీసివేసుకుంది.

కళ్ళగంతలు విప్పుకుని సూక్ష్మలోకపు పల్చటి కాంతికి ముఖం చిట్లిస్తూ చెప్పుకొచ్చింది చట్టదేవత-

'మాదేశంలో బలహీన వర్గాలకు రక్షణ ఉంది. చదువుల్లో, ఉద్యోగాల్లో వారికి రిజర్వేషన్లు కల్పించాం. అందుకే తిరుగుబాట్లూ, విప్లవాలతో మా ప్రజలకు అవసరం లేకుండా పోయింది'.

నిజమా? అన్నట్లు చూసి- 'బలహీన వర్గాలు అనే మాట ఇక్కడ వాడకూడదని మీకు తెలీదా?' అని అడిగింది న్యాయదేవత.

చట్టదేవత నాలిక్కరచుకుని క్షమాపణ వేడుకుంది.

"ఉద్యమాల కుదుపు లేకుండా సమాజగతి సాగదు. అయినా చూద్దాం. ఒక ఉదాహరణ చెప్పండి. మీ చట్టాలు అణగారిన వర్గాలకు ఏ విధంగా రక్షణ కల్పిస్తాయో నాకు చూడాలనుంది" అంది న్యాయదేవత.

చట్టదేవత చిరునామా చెప్పుకొచ్చింది-

భారతదేశం
ఆంధ్ర రాష్ట్రం
రాయలసీమ
అనంతపురం జిల్లా
అనంతపురం పట్టణం
పేరు: సురేష్‌కుమార్
కులం: మాదిగ
వృత్తి: హైస్కూల్లో టీచరు ఉద్యోగం.

న్యాయదేవత తన మనసులోని సంకల్పపు రిమోట్‌ను కనురెప్పల్తో నొక్కగానే, మూరెడు ఆకాశపు నీలిపేలిక నిండా శుద్ధకాంతి పరుచుకుని అది మెల్లగా మనిషి ఆకారంలోకి మారి, సురేష్‌కుమార్ మాదిగ తెర మీదికొచ్చాడు.

నలభై ఏండ్ల సురేష్‌కుమార్‌కు సగం ఒలిచిన పీచ్చుకొబ్బరికాయలా బట్టతల, కళ్ళకు చత్వారం అద్దాలు, మునగచెట్టులా పొడవాటి మనిషి కొత్తగా ఏర్పడిన బొజ్జకింద షర్టును పాంటులోకి దూర్చి టక్ చేశాడు.

'ఇతడే! ఇక్కడే ఆపండి. ఇప్పుడు మా దేశంలో ఉదయం ఎనిమిది గంటలు. అణగారిన కులం నుండీ వచ్చిన సురేష్‌కుమార్ క్యారియర్ తీసుకుని బస్సెక్కి తన ఉద్యోగానికి పోవడం, మనం ప్రత్యక్షంగా చూడొచ్చు' అని గబగబా చెప్పుకొచ్చింది చట్టదేవత.

'అట్లే చేద్దాంగానీ, ఒక్కటి గుర్తుంచుకోండి. చట్టం పరిధిలో తీర్పు చెప్పడం తప్ప, మీ నోరు ఎప్పుడూ మానవ న్యాయం గురించి మాట్లాడిన పాపాన పోలేదు. ఇప్పుడూ అదే దారిలో పోవద్దు. కళ్ళకు గంతలు విప్పేసుకుంటే చాలదు. మీ దృష్టినుండీ చట్టాల హద్దులు చెరిపేసుకుని మానవ న్యాయాన్ని గుర్తుపట్టే ప్రయత్నం చేయండి' అని హెచ్చరిక చేసి-

'మీ సురేష్ కుమార్ మాదిగ జీవితాన్ని పంద్రెండేళ్ళు వెనక్కి నడిపి చూద్దాం. ఆ తర్వాత మళ్ళీ మీరు చెప్పినట్టే ఈరోజు ఉదయం ఎనిమిది గంటల నుండే ప్రారంభిద్దాం' అంది న్యాయదేవత.

ఎందుకో వెనక్కి నడపడం? అడిగితే, పూర్వాపరాలు తెలిస్తే తప్ప మనిషి పరిస్థితిని సరిగ్గా అంచనా వేయలేమంటుంది న్యాయదేవత. ఎప్పుడూ ఇంతే? అని విసుక్కొంది చట్టదేవత.

ఆకాశప్పేలికపై కాలం పంద్రెండేళ్ళ వెనక్కి గెంతింది. సురేష్

తమ వంశోద్ధారకునికి ఏ ఉద్యోగమొస్తే ఎన్ని లక్షలు సంపాదించవచ్చో లెక్కకట్టి బోధించాడు. ఆ ఇల్లాలు కూడా తనకు చేతనైన రీతిలో అత్తమామల కడుపులు మాడ్చి, పల్లెల నుండీ వచ్చే బంధుబలగాలకు పొగపెట్టి తరిమేసి, కొడుకు బంగారు భవిష్యత్తు కోసం ఇంట్లోనే ఒక పొదుపు ఉద్యమాన్ని లేవదీసింది.

కుమార్ బట్టతలనిండా దట్టమైన వెంట్రుకలు పుట్టుకొచ్చాయి. కన్నుల్లో కాంతి పెరిగింది. సన్నగా ఉక్కుకడ్డీలా ఉన్నారు.

సురేష్‌కుమార్‌కు పుత్ర జననం! దీపక్ అని పేరు పెట్టి, వెనువెంటనే ఆ పేరు పక్క ఎంబిబియస్‌నీ, బిటెక్కునీ మార్చి మార్చి జోడించి, ఆత్మరతిలో కలలగనీ... రంగు కాగితాలూ, కొవ్వొత్తులూ, కేకుకోతల మధ్య కొడుక్కు నాలుగో జన్మదినోత్సవం ఘనంగా జరిపి.... మూడు వేల డొనేషనూ, రెండువేల స్కూలు ఫీజూ, వెయి రూపాయలు స్కూలుడ్రెస్సుతో ఇంగ్లీషు కాన్వెంటులో చేర్చి- ఆ పుత్రరత్నం స్కూలు నుండీ, ట్యూషన్ నుండీ అలసిసొలసి ఇంటికి వస్తే, గ్లాసెడు హార్లిక్స్‌తో శక్తి రగిల్చి దగ్గర కూర్చుని హోమ్‌వర్కులు చేయించి... అలాఅలా హంగామా చేశాడు సురేష్‌కుమార్ మాదిగ. పెళ్ళాం దగ్గర ఐఏయస్, ఐపియస్ వగైరా ఉద్యోగాలను ఏకరువు పెట్టి, వాటిలో తమ వంశోద్ధారకునికి ఏ ఉద్యోగమొస్తే ఎన్ని లక్షలు సంపాదించవచ్చో లెక్కకట్టి బోధించాడు. ఆ ఇల్లాలు కూడా తనకు చేతనైన రీతిలో అత్తమామల కడుపులు మాడ్చి, పల్లెల నుండీ వచ్చే బంధుబలగాలకు పొగపెట్టి తరిమేసి, కొడుకు బంగారు భవిష్యత్తు కోసం ఇంట్లోనే ఒక పొదుపు ఉద్యమాన్ని లేవదీసింది.

ఆ కొడుకు కూడా ఎర్రగా బుర్రగా నున్నగా తయారై, తెనుగు భాషను తగుమాత్రము చీదరించుకుంటూ 'సెవెన్త్ స్టాండర్డు'లో అడుగుపెట్టి మార్కుల్నీ ర్యాంకుల్నీ మచ్చిక చేసుకుని దినదిన ప్రవర్ధమానం కాసాగాడు.

ఇదంతా చూస్తూ చట్టదేవత తృప్తిగా, గర్వంగా నవ్వింది. 'భారతీయ సమాజంలోని ఒక దళిత కుటుంబం ఇంత నాగరికతకూ, అభివృద్ధి అవకాశాలకూ నోచుకుందంటే తప్పకుండా ఇది రిజర్వేషన్ల విజయమే!'

ఆకాశప్పేలికమీద పండ్రెండేండ్లు జీవితాన్ని పండ్రెండు నిముషాల్లో ఈదిపారేసింది కాలం. ఆ తర్వాత ప్రస్తుతంలో స్వస్థత పొందిన కాలం వర్తమాన దృశ్యాలై విచ్చుకోసాగింది.

ఆరోజు ఏడవ తరగతికి పబ్లిక్ పరీక్ష; గణితం! రాజకుమారుడు యుద్ధానికి పోతుంటే, అతనికి కిరీటం పెట్టి, కవచం తొడిగి కత్తీ డాలూ అందించే సేవకుల్లాగా, దీపక్ పరీక్షకు పోబోతుంటే తల్లిదండ్రుల సేవలు.

'బాబూ! పెన్ను పెట్టుకున్నావా? లెడ్డు అయిపోతే కష్టం. ఇదిగో మరో పెన్ను! పెట్టుకో!'

'ఒకసారి కంపాక్స్ బాక్స్ తెరిచిచూడు. స్కేలూ, వృత్తలేఖినీ ఉన్నాయా? అరె! రబ్బరు లేదే! ఉండు తెస్తా!'

'పెన్సిల్ ముక్క మొద్దుపోయిందే! ఉండు. నువ్వు బ్లేడు ముట్టుకోవద్దు. నేను జువిరి పెడతా!'

'స్కెచ్చు పెన్నులున్నాయా? ముఖ్యమైన పాయింట్లను అండర్లైన్ చెయ్యి'.

'చివర్న ఆన్సర్ పేపరు మొత్తం చదివి చెక్ చేసుకో!'

'నీ పక్కన పిల్లొల్లు అవీ ఇవీ అడుగుతారు. ఏమీ చెప్పొద్దు'.

'హాల్ టికెట్టు జాగ్రత్త'.

'ఇదిగో ఈ పది రూపాయలూ ఆటోకి! ఈ పది ఊరికే నీ జేబులో పెట్టుకో! ఏమైనా అవసరం రావచ్చు'


'ముందు టిఫిన్ తిందువురా! నీ కిష్టమని పెసరట్టు చేసినాను ఈరోజు'

భార్య కొడుకును ఆటోలో కూర్చుబెట్టుకుని ఎక్జామినేషన్ సెంటర్‌కు పోతే; సురేష్‌కుమార్ మాదిగ క్యారియర్ తీసుకుని కనగానిపల్లి బస్సెక్కాడు. ఆ ఊరి జిల్లా పరిషత్ హైస్కూల్లో అతడు మాత్స్ అసిస్టెంటు. ఏడవ తరగతి పబ్లిక్ పరీక్షలు రాసే పల్లెటూళ్ళ విద్యార్థులు కాపీలు కొట్టకుండా కాపలా కాయాల్సిన డ్యూటీ అతనికి ఆ రోజు.

అరగంట గడవకముందే సురేష్‌కుమార్ అరుపుల్తో ఏడవ నెంబరు పరీక్ష హాలు ప్రతిధ్వనించసాగింది.

ఓబుళేసు అనే విద్యార్థి కాపీ కొడుతూ పట్టుపడ్డాడు.

గుండీల్లేని ఖాకీనిక్కరు జారిపోకుండా మొలతాడు కిందికి లాక్కుని- శరీరం లోంచీ మూడ్రోజుల మండుటెండలు తోడిన చెమట మడుగును పీల్చి పీల్చి, తడుస్తూ ఆరుతూ అట్టకట్టిన మురికి అంగీని చిరుగులు కుట్టి తొడుక్కునీ... నిన్నటి నీరొడిసిన అన్నంలోకి పాచిపోయిన పచ్చి మిరపకాయల పప్పు కలుపుకుని తిని... పెన్నులో లెడ్డు అయిపోతే తల్లి దగ్గర డబ్బులకోసం ఏడ్చి తన్నులు తిని... పరీక్షకు టైము మించిపోతుండగా మూడు మైళ్ళ దూరాన్ని నడిచీ, పరుగెత్తీ... కడుపునొప్పి మొదలై ముఖంలోంచీ చెమట్లు పీక్కొని, దోవ పక్కన దొడ్డికిపోయి రాళ్ళతో తీసేసుకుని, హైస్కూల్లో అడుగు పెట్టగానే కళ్ళు తిరిగి పడిపోయి, ముఖం మీద నీళ్ళు చిలకరిస్తే తెప్పరిల్లి పరీక్ష హాల్లోకి పోయి ప్రశ్నపత్రం అందుకుంటే అక్షరాలు అతుక్కుపోయి కళ్ళు బైర్లు కమ్మడం తప్ప జవాబులు తెలియవే! ఎలా తెలుస్తాయి... పిచపిచలాడే దేహం పురుగుల్లా నూటానలబైమంది పిల్లల్తో క్రిక్కిరిసిన తరగతి గదిలో కాలు మోపడానికి సందులేక, టీచర్లు తామిచ్చిన హోమ్‌వర్కును తామే చూడలేక, తాము చెప్పిన డిక్టేషన్ తామే దిద్దలేక, అటెండెన్సును మాత్రం ఆయాసంతో పూర్తిచేసి... -ఈ సంతలో చదువు నేర్పడం కాదు, చదువు చెప్పడమే మా పని అనుకుని బోధనలోని సృజనాత్మకతను లెసన్‌ప్లానుకు పరిమితం చేసి, పాఠాలను ఉపన్యాసాల్లోకి మార్చుకొంటుంటే... ఆ ఉపన్యాసాలు కూడా పిల్లల రణగొణధ్వనులమధ్య బలహీనపడి,రెండు మూడు విద్యార్థుల వరుసల్ని కూడా దాటలేక భావం కోల్పోయిన



శబ్దాలై ఓబుళేసు చెవుల వెలుపల చతికిలపడిపోతుంటే.... -పాపం ఓబుళేసు మాత్రం ఏంచేసాడు? టీచర్లు గానీ ఏం చేస్తారు? అంతా మాయ!!!

'ఏం పేరు నీ పేరు?'

'ఓబుళేసు సా...!'

'ఏ ఊరు?'

'బండమీదపల్లి సా...!'

'ఎవరి పిల్లోనివి?'

'మాదిగోల్ల పిల్లోన్ని సా!'

'అదికాదు నేనడిగేది; ఎవరి కొడుకువీ అని?'

'మాదిగ పెన్నప్ప కొడుకున్నా...!'

'ఏం చేస్తాడు మీ నాయన?'

'చెప్పులు కుడతాడ్నా...!'

'మీ అమ్మేం చేస్తుంది?'

'కూలికి పోతాద్నా...!'

ఒక్కొక్క విద్యార్థినీ లేపి, జేబులూ వగైరా తడిమి కాపీ చీటీలు బైటికి లాగుతూ అరుస్తున్నాడు సురేష్కుమార్-

'మీకెందుకురా చదువులూ, పరీక్షలూ- గొడ్లు కాసుకోక? మీ తలకాయిల్లో ఉండేది మెదడు కాదురా; బంకమన్ను. తల తిప్పితే పేపరు పీక్కుంటా! మాట్లాడితే డీబార్ చేస్తా! నేను స్ట్రిక్టు! స్ట్రిక్టు!!'

చట్టదేవత చాటంత ముఖం చేసుకుని- 'రూల్సు ప్రకారం పనిచేసేవాళ్ళంటే నాకు గౌరవం!' అంది.

న్యాయదేవత నవ్వి- 'మనుషుల కోసం పనిచేసేవాళ్ళంటే నాకు ఇంకా గౌరవం' అంది. అటుచూడండి అంటూ కన్రెప్పలు నొక్కి తెరిచింది. ఆకాప్పేలిక మీద దృశ్యం మారింది.

కొండలూ, గుట్టలూ, పొలాలూ, బయళ్ళూ విచ్చుకుని పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న బాలకూలీలు! గొడ్లు కాస్తూ, మళ్ళు కోస్తూ, భూమిని తిరగ్గొడుతూ; ట్రాక్టరుపైన మానవయంత్రాల్లా ఎవరెవరికో సరఫరా చేయబడుతూ ముక్కు పచ్చలారని పండ్రెండేళ్ళ పిల్లలు! నల్లనల్లగా బక్కబక్కగా చింపిరి చింపిరిగా బరువు పనుల కింద కుంగిపోయి, యజమానుల కింద వంగిపోయి, వెన్నెముక లేని ప్రాణుల్లా వందలు వందలుగా ఉబికి వస్తున్నారు పల్లెసమాజంలోంచి. వాళ్ళంతా సురేష్కుమార్ స్ట్రిక్టు ఇన్విజిలేషన్ కింద కాపీలు కొట్టే అవకాశం లేక పరీక్ష తప్పి బాలకూలీలుగా మారినవాళ్ళు. ఇంకా మూడేళ్ళపాటు పాఠశాల మైదానంలో ఆటపాటల్తో గెంతాల్సిన బాల్యాలు! కానీ నేడు రాళ్ళుగా మారిన ఏర్లు!

'ఈ లేడి పిల్లలకు బోదకాళ్ళు రావడానికి కారణం- మీ సిన్సియర్ ఎండ్ హానెస్ట్ టీచరు సురేష్కుమార్ కారణం కాదా?' అని సూటిగా ప్రశ్నించింది న్యాయదేవత.

'కాపీలు అనుమతించని టీచరును పొగడటం పోయి తెగడటం....; ఇదెక్కడి న్యాయం? అనుకుంది చట్టదేవత.

'అన్యాయం కాక మరేమిటి?' అంది న్యాయదేవత.

చట్టదేవత ఉలిక్కిపడింది. ఈ న్యాయదేవత దగ్గర రహస్యంగా ఆలోచించడానిక్కూడా వీల్లేదే?' అని చిరాకు పడుతుంటే, న్యాయదేవత చట్టదేవత వైపు దీర్ఘంగా చూసి నవ్వుతోంది.

తప్పదు. న్యాయవిచారణ బహిరంగమే!

చట్టదేవత ఒకసారి ఇబ్బందిగా కదిలి తనను సమర్థించుకోజూసింది-

'తెలివి తక్కువవాళ్ళూ, చదువుపట్ల శ్రద్ధాసక్తులు లేనివాళ్ళూ పరీక్ష తప్పితే, అందులో అన్యాయం ఏముంది?'

'వాళ్ళకు చదువు పట్ల ఆసక్తి లేదా? లేక చదువుకునే అవకాశాన్ని మీ ప్రభుత్వాలు కలిగించడంలేదా? ఒకసారి అటు చూడండి' అంటూ న్యాయదేవత కన్రెప్పలు నొక్కుకుని తెరవగానే తెరమీదికి వచ్చాడు ఓబుళేసు. వెనక్కి వెనక్కి పరుగెత్తి, ఏడాది పసివాడుగా మారిపోయి దృశ్యాలుగా కదలడం మొదలుపెట్టాడు.

కాలవ పక్కన వేపచెట్టుకు జోలెలా వేలాడే పాతచీర మడతల ఉయ్యాల్లో పడుకుని ఎర్రచీమ కరిస్తే ఏడ్చి... బురదమళ్ళల్లో నాట్లేసే తల్లి పరుగు పరుగున వచ్చి చెమట చన్నిస్తే తాగి... -రెండేండ్లకు కాళ్ళొచ్చి, రోడ్డు పనికి కంకరమోసే తల్లి ఒడికోసం ఏడ్చి... -మండు టెండలో నల్లని తారుపొగల సెగలమధ్య కంపచెట్లకింద నిద్రపోయి... -తలనెప్పులూ, జ్వరాలూ, దొడ్డికిలో పురుగులూ ఇంకా ఏవేవో రోగాలూ నాటువైద్యాల మధ్య రెండు మూడు ప్రాణగండాలు తప్పి మృత్యుంజయుడై అయిదేండ్లు దాటి... ఒకానొక మంచిరోజున తండ్రి తనను బళ్ళో వదిలి, వీడు పుట్టిన దినం గ్యాపకం లేదు అయ్యవారూ అని తల గోక్కుని వెళ్ళిపోతే.... -ఒక గదిలో అయిదు తరగతులు చదివే వందా ఇరవైమంది పిల్లల ఉక్కశ్వాసల మధ్య ఊపిరాడక చెమటలు కక్కుతూ కూర్చొని; అది మత్తో మూర్ఛో తెలియని మొద్దు నిద్రలోకి జారి... ఈ వంద మందికి నా బొందనా చదువు చెప్పేది అని నీరసపడిపోయి, పిల్లల ఒంటి మీద పుళ్ళూ, చెవుల్లో చీమూ, ఓ మూల దొడ్డికీ, ఉచ్చకంపు నిక్కర్లూ, ఈగల గుంపులూ అన్నిటిమధ్యా అయ్యవారు సైలెన్స్ అని కేకలు పెడుతూ, బెత్తాన్ని చంకకింద కరిచి పట్టుకుని, అఆలు దిద్దేసి; పో! దిద్దుకో! అని పంపిస్తే, బలపంతో దిద్ది దిద్ది, కోపమొచ్చి గోకి గోకి అఆలు రెండూ సుద్దచందమామల్లై, అసహనమంతా పలకమీద పిచ్చిగీతల్లై, ఏడాది గడిచినా అక్షరాలు మొలకెత్తక, రెండేండ్లు గడిచినా గుణింతాలు రాక, మూడేండ్లు గడిచినా వత్తులు పట్టుబడక.... బెత్తం దెబ్బలకు నిక్కర్ తడుపుకుని, మొద్దునా కొడుకు అనే ముద్రని మెదడు మీద పచ్చబొట్టుగా పొడిపించుకుని, బడి ఏమిటో, చదువేమిటో, ఆ తన్నులేమిటో అయోమయమై, జరామయమై బాల్యాన్ని నెట్టుకొస్తూ ఉండగా.... -నాలుగో తరగతిలో తల్లి కనిన పసిబిడ్డ తనపాల బడితే చంకక్కరిపించుకుని సాకుతూ, అయిదో తరగతిలో నాయనొచ్చి బడిన్నుంచీ బైటికి పిల్చుకుపోయి, కల్లంలో తల్లిపక్క కూలికి కూర్చోబెడితే పొద్దు మునిగేటప్పటికి పది రూపాయలు సంపాదించి తండ్రి చేతుల్లో పోస్తూ... -అదీ....! మాదిగ ఓబుళేసు మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాలలో చదువుకున్న వైనం అన్నట్టు అర్థవంతంగా చూసింది న్యాయదేవత.

ఇంతకుముందు న్యాయదేవత సురేష్కుమార్ జీవితాన్ని పండ్రెండేండ్లు వెనక్కి నడిపి, అతని పుత్రరత్నం దీపక్ విద్యావకాశాలను తెరపైకి లాక్కురావడంలో గల మర్మం ఇప్పుడు చట్టదేవతకు బాగా అవగతమైంది. అయినా తన వాదన కొనసాగించింది. ఓబుళేసులాంటి గ్రామదళితులకు రిజర్వేషన్ల వల్ల ఏమీ ఒరగదనే నిజాన్ని అంగీకరించడానికి ఆమె సిద్ధంగా లేదు.

'నాకు రెండు సందేహాలున్నాయి'

'ఏమిటవి?'

'దీపక్లాగే ఓబుళేసుక్కూడా చదువుకునే అవకాశాలు, ఉన్నాయనుకోండి. అయినా ఇప్పటి మాదిరే మొద్దుగా ఉండేవాడేమో!'

పల్లెటూరి విద్యార్థుల్ని బుర్ర తక్కువవాళ్ళుగా చిత్రించబోయే చట్టదేవత వ్యూహానికి న్యాయదేవత ముఖం గంభీరంగా మారింది.

'రెండో సందేహం కూడా చెప్పండి'

'ఓబుళేసులాంటి మొద్దుల్ని ఏడవ తరగతి దాటించినా వాళ్ళు దేశానికి ఏ మంచి చేయగలరో నాకు బోధపడటం లేదు'.

'మంచిది. మీ రెండు సందేహాలకూ జవాబును తెరమీద చూడండి. ఓబుళేసును ఏడవ తరగతి దాటిస్తాను నా కల్పనలో. అంతవరకే నా పని. ఆ తర్వాత అతని ప్రతిభ ఎలా వికసిస్తుందో, దేశానికతడు

చట్టదేవత ఒకసారి ఇబ్బందిగా కదిలి తనను సమర్థించుకోజూసింది-
'తెలివి తక్కువవాళ్ళూ, చదువుపట్ల శ్రద్ధాసక్తులు లేనివాళ్ళూ పరీక్ష తప్పితే, అందులో అన్యాయం ఏముంది?'
'వాళ్ళకు చదువు పట్ల ఆసక్తి లేదా? లేక చదువుకునే అవకాశాన్ని మీ ప్రభుత్వాలు కలిగించడంలేదా? ఒకసారి అటు చూడండి' అంటూ న్యాయదేవత కన్రెప్పలు నొక్కుకుని తెరవగానే తెరమీదికి వచ్చాడు ఓబుళేసు. వెనక్కి వెనక్కి పరుగెత్తి, ఏడాది పసివాడుగా మారిపోయి దృశ్యాలుగా కదలడం మొదలుపెట్టాడు.

ఏ మంచి చేస్తాడో మీరే చూడండి'.

న్యాయదేవత కనెప్పలు నొక్కుకుని తెరవగానే ఏప్రిల్ నుంచీ జూన్‌కు గెంతింది కాలం. ఓబుళేసు ఏడునుంచీ ఎగిరొచ్చి ఎనిమిదిలో పడ్డాడు. ఆ తర్వాత ఒకసారి కీ ఇచ్చాక దానికదే నడిచే బొమ్మను చూస్తున్నట్టు ఊరికే చూస్తూ కూర్చుంది న్యాయదేవత.

ఓబుళేసు ఎనిమిదిలోకి నెట్టబడి, తొమ్మిదిలోకి నెట్టబడి, బావిలోని కప్ప చెరువులో పడినట్లు ఆ రెండేళ్ళలో వయసుతోపాటు కొంచెం బుద్ధి వికశించి రాయడమొచ్చి, చదవడం నేర్చి.... -రెండుమార్లు డుంకీలు కొట్టి అత్తెసరు మార్కులతో పది పాసై... -నల్లేరు మీద బండి నడకలా ఉంటుందని తెలుగు సబ్జక్టునే ఇంటర్లో చదివి పాసై, ఉద్యోగాల్లేవని ప్రభుత్వం హెచ్చరించినా చరిత్రనే చదివి డిగ్రీ పాసై, రెండేండ్లు గోళ్ళు గిల్లుకుని మూడో ఏడాదికి ప్రైవేటుగా బియిడి పాసై, అప్పటికి తన ఆకలీ, దారిద్ర్యమూ, పని చేతకాని ముసలి తల్లిదండ్రులూ, కూలి చేసి తనను చదివించిన తోడబుట్టిన వాళ్ళూ.... అన్నీ కలిసి తనచుట్టూ జ్వాలా వలయాన్ని రగిలిస్తే, ఒంటికాలి ఒంటరితనమ్మీద డియస్సీ సెలక్షనుకోసం తపస్సు చేసి.... -పట్టణ దళిత నిరుద్యోగుల్తో పోటీపడలేక ఉద్యోగపు ఉట్లమానునుంచీ సారిసారికీ కిందికి జారి....-కలల అలలు ఒడ్డు చేరకుండానే పగిలి, చివరకు ఉద్యోగమో ఆత్మహత్యో అన్నట్టు డియస్సీ బరిలోకి దూకి, ముట్లుడిగేముందు ఉద్యోగం వరిస్తే హైస్కూల్లో సోషియల్ అయ్యవారై...

అవకాశం అందొస్తే; గోడ సందులోంచీ మర్రిమొక్కలా చీల్చుకొచ్చే ఆ గ్రామ దళితునివైపు చూసే ధైర్యంలేక ముఖం ముడుచుకు కూర్చున్న చట్టదేవత తెరమీద మారిన దృశ్యం చూచి విజయగర్వంతో నవ్వింది.

ఏడవ తరగతికి ఇన్విజిలేటర్‌గా పడిన ఓబుళేసు అయ్యవారు పరీక్షా పత్రాలకు జవాబులు డిక్టేటు చేస్తున్నాడు- దొంగదొంగగా, భయం భయంగా!

'ఒరే గోవిందూ! పెద్ద ప్రశ్నలు రాసినావా? రాయరా బంగారూ! ఏడు ఫెయిలయితే ట్రాక్టరు పనికి తరుముతాడు మీ నాయన!'

"ఏం పాపా సావిత్రీ. చిన్న ప్రశ్నలైనా రాసినావా లేదా? రాయి బుజ్జీ! ఏడు ఫెయిలైతే ఇంటిచాకిరీ అంతా నీమీదే పడుతుందమ్మా!'

'అందరూ శ్రద్ధగా వినండ్రా! పది మార్కుల బిట్లకు జవాబు చెప్తాను; రాసుకోండి'.

ఇంతలో ఏదో వీరకృత్యం చేస్తున్నట్టు డి.ఇ.ఓ.గారు దూరంగా జీపు ఆపి, స్కూలు కాంపౌండు కల్ల కంపల్లోంచీ ఒక్క ఎగురు ఎగిరి గెరిల్లా దాడిచేసి, ఓబుళేసు అయ్యవారిని రెడ్‌హాండెడ్‌గా పట్టుకుని ఉద్యోగం నుంచీ సస్పెండ్ చేస్తే....

'అన్యాయానికి తగిన శిక్ష' అంది చట్టదేవత.

'అన్యాయం ఓబుళేసుది కాదు; డి.ఇ.ఓ.ది! పది మార్కుల వరకూ కాపీ కొట్టడం గ్రామీణ విద్యార్థుల హక్కు'.

చిత్రంగా చూసింది చట్టదేవత.

న్యాయదేవత ముఖం పల్లెటూరి మొరటుదనంతో మారిపోయి కఠినంగా ప్రసంగించడం మొదలుపెట్టింది.

యూపీ స్కూళ్ళకూ, హైస్కూళ్ళకూ మైళ్ళు మైళ్ళు నడిచి సైకిళ్ళు తొక్కి, ఒక పూట తినీ, తినకా, జనగణమన ప్రేయర్‌లో నెత్తిని మాడ్చే ఎండకు కళ్లు తిరిగి పిట్టలు రాలినట్టు రాలిపడి తేరుకుని చూస్తే...-పాఠ్య పుస్తకాల సిలబస్సులో కుట్ర! పాఠ్యపుస్తకాల భాషలో కుట్ర! విద్యావకాశాల్లేని పల్లెలకూ విద్యావకాశాలున్న పట్టణాలకూ ఒకటే పాసు మార్కుల శాతాన్ని విధించడం కుట్రల్లోకెల్లా పెద్ద కుట్ర!!

అటు చూడండొకసారి అంటూ ఆకాశప్పేలికవైపు చూపు తిప్పింది న్యాయదేవత-

కాటుక కొండ సిలబస్సు. తరిగిపోదు బళ్ళల్లో. తెల్లవారుఝామున తొలికాకి అరిచింది మొదలు రాత్రి పొద్దుపోయేవరకూ సిలబస్సుని పిండిమర ఆడించే ట్యుటోరియల్సు పట్టణాలకే పరిమితమైపోతే; ఆ కాటుక కొండల బరువుల కింద తెల్లగా చితికిపోయే పల్లెటూరి విద్యార్థుల లేతమెదళ్ళు! సైన్సు పారిభాషిక పదాల్లో బైట పడే సంస్కృత మూషికాలు! చరిత్ర పుస్తకాల్లో విన్పించే పిశాచభాషలు. అక్షరంతో అన్నప్రాశన చేయాల్సిన మొదటి తరగతిలోనే తల్లిభాష జీర్ణంకాని


ఆకాశప్పేలికపై ఎగసిపడే దృశ్యాలు. గ్రామ వివక్షకు గుర్రై మిలిటెంట్లుగా మారే జనసమూహాలు పట్టణ దళితుల అవకాశవాదం నశించాలి అంటూ కేకలు. రిజర్వేషన్లు గ్రామీణ దళిత విద్యార్థి నిరుద్యోగుల హక్కు అంటూ వేలవేల పిడికిళ్ళ భీషణ నినాదాలు.
పట్టణాల్లో రెండు మూడు తరాల నుంచీ రిజర్వేషన్లను హుక్కు భుక్తం చేసుకున్న దళిత వర్గాలు- ప్రొఫెసర్ల నుంచీ అయ్యవార్లదాకా, ఐఏయస్‌ల నుంచీ గుమాస్తాల దాకా హాహాకారాలు చేస్తుంటే- ఆ అరుపులన్నీ మడుగు కట్టి దళిత విద్యామంత్రి ముఖంగా మారాయి.


తెలుగు వాచకాలు!

పుస్తకాలు పరిసరాల వాసన వెయ్యవు. గుత్తి హంపణ్ణను మింగుతాడు ఛత్రపతి శివాజీ! తన ఊరి ఉనికినే మాయజేస్తాయి అక్షాంశ రేఖలు. పొద్దున్నే పశువుల కింద పేడా కసువు ఎత్తేసి బడికొచ్చి మై ఫాదర్ ఈజ్ ఎ డాక్టర్ అని చదువుకునే పాఠాల్లో కాగడా పెట్టి వెతికినా కన్పించరు కూలికిపోయే తల్లీ, చెప్పులు కుట్టే తండ్రీ! జీవితం వాసన వెయ్యని చదువుల మధ్య సైన్సు మేడమ్ శలవు పెట్టి కాన్పుకు పోతే, మాత్స్ అసిస్టెంటు ప్రమోషన్ మీదో, పాడెమీదో శాశ్వతంగా వెళ్ళిపోతే, నెలలకు నెలలు టీచరు పోస్టుల ఖాళీలు నోళ్ళు తెరుచుకుని అలా ఉండిపోతే... -ఇన్ని పైశాచిక హింసల్లో వందమంది విద్యార్థుల్ని వడబోసి ఎనభై మంది బాలకూలీల్ని ఉత్పత్తి చేసే విద్యావ్యవస్థలో గ్రామీణ విద్యార్థులకు ప్రత్యేక రిజర్వేషన్లేవీ??

మీ సురేష్‌కుమార్ టీచరైతే, అతని తండ్రి జిల్లా పరిషత్‌లో క్లర్కు. తాత తాలూకాఫీసులో అటెండరు. అట్ల మూడుతరాల నుంచీ మీ రిజర్వేషన్లు పట్టణ ఉద్యోగ కుటుంబాలకే దఖలు పడుతున్నాయి తప్ప పల్లెల్లో ఒకటీ అరా చదువుకున్న నిరుద్యోగ వంశాలకు రిజర్వేషన్లేవీ??

ఉద్యోగం కోసమో, కాలేజి సీటుకోసమో, గ్రామీణ దళితులు పట్టణ దళితుల్తో పోటీ పడవలసి రావడం ఎంత అమానవీయం!

ఈ నాటకం ఇకపై సాగదు. అటు చూడండి'.

అప్పటికే కందగడ్డగా మారిన న్యాయదేవత ముఖం నుంచీ ఎర్రటి చెమట బొట్లు జారి, ఠప్పున పగిలి ఎర్రటి ముఖాలుగా, ఎరఎర్రని అరుపులుగా వ్యాపించసాగింది. తన ముఖంలోకే అవాక్కై చూస్తున్న చట్టదేవతను- ఇటు కాదు, అటు చూడమన్నట్లు సైగచేసింది న్యాయదేవత.

ఆకాశప్పేలికపై ఎగసిపడే దృశ్యాలు. గ్రామ వివక్షకు గుర్రై మిలిటెంట్లుగా మారే జనసమూహాలు పట్టణ దళితుల అవకాశవాదం నశించాలి అంటూ కేకలు. రిజర్వేషన్లు గ్రామీణ దళిత విద్యార్థి నిరుద్యోగుల హక్కు అంటూ వేలవేల పిడికిళ్ళ భీషణ నినాదాలు.

పట్టణాల్లో రెండు మూడు తరాల నుంచీ రిజర్వేషన్లను హుక్కు భుక్తం చేసుకున్న దళిత వర్గాలు- ప్రొఫెసర్ల నుంచీ అయ్యవార్లదాకా, ఐఏయస్‌ల నుంచీ గుమాస్తాల దాకా హాహాకారాలు చేస్తుంటే- ఆ అరుపులన్నీ మడుగు కట్టి దళిత విద్యామంత్రి ముఖంగా మారాయి.

పట్టణ దళితులూ, పల్లెల దళితులూ అంటూ మనల్ని మరోసారి విభజించి దళిత ఐక్యతను దెబ్బతీసే కుట్రను భగ్నంచేయండి అంటూ ఉపన్యసిస్తున్న దళితమంత్రి తల సొరకాయలా తెగిపడింది వేదికమీద!

జరగబోయేదంతా మిడిగుడ్లేసుకు చూస్తున్న చట్టదేవతవైపు ముఖం తిప్పి మాట్లాడింది న్యాయదేవత-

'మనిషి ద్విపాది అయ్యాక న్యాయం నాలుగు పాదాల మీద నడవడం మానేసింది. మరింత వివక్షకూ, పీడనకూ గురవుతున్న పల్లెటూరి దళితులు తమ హక్కుల కోసం జంతు న్యాయంతో పోరాడితే తప్పేమిటి? అదీ... కాశ్మీరీ బ్రాహ్మల నుంచీ లక్నో వాజ్‌పేయిల వరకూ అవకాశాలున్న వారికే మరిన్ని అవకాశాలు కల్పించే మీ రాజకీయ వ్యవస్థలో...'

గ్రామ వివక్ష నశించాలి అనే అరుపులు అంతకంతకు రాజుకుని వ్యాపిస్తూ ఉండగా- చట్టదేవత ఆందోళనగా నల్లగౌను సర్దుకుని భూగోళంపైకి పరుగెత్తింది.

●